డయల్ యువర్ డీఎంకు స్పందన

ఫోన్‌లో మాట్లాడుతున్న డీఎం జనార్దన్

మంచిర్యాలటౌన్, నవంబర్ 15 : ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి స్పందన లభించింది. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ జనార్దన్.. పలువురు ఫోన్‌లో అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. సూచనలు, సలహాలను స్వీకరించారు. మియాపూర్ నుంచి సాయంత్రం 6 గంటలకు మంచిర్యాలకు బస్సు నడిపించాలని సీసీసీకి చెందిన నరేందర్ కోరగా, పరిశీలిస్తామని తెలిపారు. రంగంపేట, అండాళమ్మకాలనీ, బొక్కల గుట్ట, పులమడుగు మీదుగా బస్సు నడిపించాలని నారాయణ సూచించగా, పరిశీలిస్తామని చెప్పారు. మందమర్రి మార్కెట్‌లోని బస్టాండ్ వరకు బస్సులు నడపాలని టీచర్ సుధాకర్ చేసిన సూచనకు స్పందించిన డీఎం.. రెండు సర్వీసులను నడుపుతున్నట్లు చెప్పారు. మురిమడుగుకు చెందిన రాంచందర్‌రెడ్డి మాట్లాడుతూ.. జన్నారం, కలమడుగు, జగిత్యాల మీదుగా వేములవాడకు బస్సు నడిపించాలని కోరారు. నారాయణఖేడ్‌కు.., కాళేశ్వరం, దేవాపూర్‌కు బెల్లంపల్లి కాంటా నుంచి బస్సులు నడపాలని, కన్నెపల్లికి.., రాత్రి 8గంటలకు నిర్మల్ నుంచి మంచిర్యాలకు.., బెల్లంపల్లి, జిల్లెడ, లక్ష్మీపూర్ మీదుగా బెల్లంపల్లి నుంచి వేమనపల్లికి బస్సు నడపాలని చేసిన సూచనలను పరిశీలిస్తామని చెప్పారు. భీమారం మండలానికి చెందిన పలువురు.. గ్రామాల్లో బస్సులు నడిపించాలని వినతిపత్రం అందజేశారు.

గిరిజనేతరులకు పోడు పట్టాలు సరికాదు

మాట్లాడుతున్న కొలవార్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

తాండూర్, నవంబర్ 15 : గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వడం సరికాదని, వెంటనే ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని కొలవార్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాండూర్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నాయకులతో కలిసి మాట్లాడారు. ఏళ్ల తరబడి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు ఇబ్బందులు పెట్టిన అధికారులు, గిరిజనేతరులను అర్హులుగా ఎలా గుర్తించారో చెప్పాలని ప్రశ్నించారు. వారిని గిరిజనులుగా చూపిస్తూ ఈ అక్రమాలకు పాల్పడిన అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్‌చేశారు. మాజీ సర్పంచ్ గడ్డం మణికుమార్, తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు యాపల సమ్మయ్య, ఊరడి మహేశ్, నాయకులు చిలుకయ్య, చిన్నయ్య, ప్రవీణ్, హనుమంతు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 15 : గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాంకిడి ఆశ్రమ పాఠశాలలో జరిగిన సంఘటన బాధాకరమని పేర్కొన్నారు. అందుకు హెచ్ఎంను బాధ్యుడిగా చేయడం సరైన విధానం కాదన్నారు. గతంలో ఇదే ప్రధానోపాధ్యాయుడి పనితీరుపై ప్రశంసలు కురిపించడంతోపాటు, అవార్డులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పాఠశాలల పనితీరు మెరుపర్చాల్సిన ప్రధానోపాధ్యాయులపై హాస్టల్ భారం మోపడంతో అదనపు భారంపడి, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆశ్రమ పాఠశాలలో భోజన వ్యవస్థను క్యాటరింగ్ విధానానికి అప్పగించాలని పేర్కొన్నారు. సస్పెండ్ చేసిన ప్రధానోపాధ్యాయుడిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఉద్ధవ్, జిల్లా అధ్యక్షుడు సీహెచ్ ప్రసాద్, కోశాధికారి రవీందర్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీర్సా ముండా స్ఫూర్తితో ముందుకుసాగాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే
- ఘనంగా 150వ జయంతి.. చిత్రపటాల వద్ద నివాళి..

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 15 : బీర్సా ముండా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పేర్కొన్నారు. బీర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో గిరిజన గౌరవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవల్, ట్రైబల్ వెల్ఫేర్ చీఫ్ ఇంజినీర్ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్‌తో కలిసి కలెక్ట్ జ్యోతి ప్రజ్వలన చేశారు. బీర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. బిహార్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులను స్మరించుకోవాలని గుర్తు చేశారు. జల్ జంగల్ జమీన్ కోసం ఈ ప్రాంతంలో కుమ్రం భీం పోరాట స్ఫూర్తి ఉన్నారు. గిరిజనుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య ఆరోగ్యశాఖ, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్ : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

దండేపల్లి, నవంబర్15 : మండలంలోని తాళ్లపేట, రాజుగూడ గ్రామాల్లో ఆదివాసీ ముద్దుబిడ్డ, ఉద్యమకారుడు బీర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జీపీ కార్యదర్శులు సత్తయ్య, మౌనిక, మాజీ సర్పంచ్ అడాయి కాంతారావు, మాజీ ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ జంగు, నాయకులు జంగు, బాపు, సాగర్, సుంగు, రమేశ్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

తాండూర్, నవంబర్ 15 : బీర్సా ముండా జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు ఆవాసాల్లో జన జాతీయ గౌరవ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. పెసా చట్టం ప్రకారం గ్రామ సభ హక్కులు, అధికారాలు, విధులు తెలియజేశారు. ఎంపీడీవో పీ శ్రీనివాస్, ఎంపీవో జీ అనీల్‌కుమార్, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాసిపేట, నవంబర్ 15 : మండలంలోని రొట్టపల్లి గ్రామ పంచాయతీలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, పంచాయతీ కార్యదర్శి నరేశ్, గ్రామ పటేల్ చిక్రం భీము, యువకులు బీర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే దేవాపూర్‌లో రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, నాయకులు కొమ్ముల బాపు, మడావి వెంకటేశ్, సిడాం రాందాస్, సంద్ర భూమయ్య, ఆత్రం జంగు, సిడాం కేశవ రావ్, కనక గోవర్ధన్, మడావి ధర్మారావ్, కనక రాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, నవంబర్ 15 : మండల కేంద్రంలో బీర్సా ముండా చిత్రపటానికి ఎంఈవో సుధాకర్‌రెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆసీఫ్ అలీ, ఆదివాసీ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి : చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

తాండూర్: పెగడపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు

చింతలమానేపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అదివాసీ నాయకులు

క్రీడాపోటీలకు ఎంపిక

రెబ్బెన : విద్యార్థిని స్వార్థికతో ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు

లక్షెట్టిపేట : షాలిని, హరిప్రియ, భవితతో ప్రిన్సిపాల్ రమాకళ్యాణి

రెబ్బెన, నవంబర్ 15 : మధ్యప్రదేశ్‌లో 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి కబడ్డీ (అండర్-17) పోటీలకు రెబ్బెన సోషల్ వెల్ఫేర్ విద్యార్థిని వీ స్వార్థిక (ఇంటర్ ఫస్టియర్) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబుబ్‌నగర్‌లో 2 నుంచి 5వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ దీప్తి, పీఈటీలు స్వరూప, రజిత అభినందించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు..

లక్షెట్టిపేట, నవంబర్ 15 : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థినులు షాలిని, హరిప్రియ, భవిత ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి తెలిపారు. దండేపల్లి మండల రెబ్బన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్-14 వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, సిబ్బంది అభినందించారు.

కాగజ్‌నగర్ నుంచి..

కాగజ్‌నగర్, నవంబర్ 15 : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కాగజ్‌నగర్ మండలంలోని ఆరేగూడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని రౌతు వర్షిత (8వ తరగతి) ఎంపికైనట్లు పీడీ శివ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, సిబ్బంది అభినందించారు.

వేమనపల్లి : రాహుల్

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు..

వేమనపల్లి, నవంబర్ 15 : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు వేమనపల్లి మండలంలోని నీల్వాయి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థి నికాడి రాహుల్ (పదో తరగతి) ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి, పీఈటీ మల్లేశ్ తెలిపారు. ఉట్నూర్‌లోని కుమ్రం భీం భీమ్ కాంప్లెక్స్ క్రీడామైదానంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్‌స్థాయి టోర్నీ కం సెలక్షన్ పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 15, 16, 17 తేదీల్లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాహుల్‌ను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి విద్యార్థులు అభినందించారు.

కారు ఢీ.. ఒకరి మృతి

అరుణ్(ఫైల్)

లక్షెట్టిపేట, నవంబర్ 15 : లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట-కొత్తూర్ గ్రామాల మధ్య నిర్మల్ హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకట్రావుపేటకు చెందిన బొమ్మిడి అరుణ్‌కుమార్(26) మృతి చెందగా, రేగుంట మహేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. అరుణ్‌కుమార్ తన ముగ్గురు స్నేహితులతో కలిసి శుక్రవారం ఉదయం 5 గంటలకు వాకింగ్‌కు వెళ్తున్నాడు. జన్నారం వైపు నుంచి లక్షెటిపేట వైపు వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు వెనుకాల నుంచి ఢీకొట్టింది. దీంతో అరుణ్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. రేగుంట మహేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. తల్లి బొమ్మిడి మంజులత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, మృతుడి కుటుంబ సభ్యులు బాధను దిగమింగుకొని మరొకరికి చూపు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. అరుణ్ కుమార్ నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకొని మంచిర్యాల లయన్స్‌క్లబ్ గోల్డెన్ జూబ్లీ వాళ్లకు సమాచారం ఇచ్చారు. క్లబ్ మెంబర్స్ లక్షెట్టిపేటకు చేరుకొని నేత్రాలను సేకరించి, హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు.

విద్యుదాఘాతంతో రెండు బర్రెలు మృతి

మందమర్రి రూరల్, నవంబర్ 15 : మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ పరిధి దుబ్బపల్లి గ్రామ శివారులో కాళీనగర్‌లోని ఇందూరి శంకర్‌కు చెందిన రెండు బర్రెలు విద్యుదాఘాతంతో మృతిచెందాయి. బుధవారం మేత కోసం విడిచిపెట్టాడు. గడ్డి మేస్తూ వెళ్లి, దుబ్బపల్లి గ్రామంలో అడవికి పోయేదారిలో వన్యప్రాణుల కోసం వేటగాళ్లు అమర్చిన కరెంటు తీగలు తగిలి చనిపోయాయి. ఇంటికి రాకపోయేసరిగిక వెతుకుతుండగా శుక్రవారం దుబ్బపల్లి ప్రాంతంలో చనిపోయి కనిపించాయి. ఆర్థికంగా నష్టపోయామని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వాటి విలువ సుమారు రూ.2.20లక్షలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

ఇల్లు దగ్ధం

వాంకిడి, నవంబర్ 15 : మండలంలోని ఇందాని గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో చాప్లే ప్రకాశ్ ఇల్లు దగ్ధమైంది. ఒక్కసారిగా ఇంట్లో మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే నిత్యావసర సరుకులతో పాటు, నగదు, 30 క్వింటాళ్ల పత్తి, విలువైన సామగ్రి కాలిపోయింది. సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినటుల బాధితుడు వాపోయాడు. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం అందుకోవాలని బాధితుడు కోరారు.

నాటుసారా పట్టివేత

కౌటాల, నవంబర్ 15 : మండలంలోని గుడ్లబోరి-వైగాం గ్రామాల మధ్య శుక్రవారం వాహనాల తనిఖీ చేస్తుండగా, చింతలమానేపల్లి మండలం లంబాడిహట్టి గ్రామానికి చెందిన జాటోత్ దేవిసింగ్ వద్ద నాటుసారా పట్టుబడినట్లు ఎస్ఐ మధూకర్ తెలిపారు. బైక్‌పై 20 లీటర్ల సారా తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ దందాలు ఎవరు చేసినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

నస్పూర్, నవంబర్ 15 : మంచిర్యాలలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో 19న ఉదయం 10:30 గంటల నుంచి ఉద్యోగాల కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండెంట్ చంద్రమోహన్‌గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ముత్తూట్ ఫిన్‌కార్ప్‌లో శాశ్వత ప్రతిపాదికన నెలకు రూ.20 వేలపైనే జీతం ఉంటుందని పేర్కొన్నారు. డిగ్రీ, బీటెక్‌లో 50 శాతం మార్కులు కలిగి ఉండి, 30 ఏండ్లలోపు వారు హాజరు కావాలని, వివరాలకు 81067 64653, 70953 81280 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాజీపూర్, నవంబర్ 15 : హాజీపూర్ మండలం గుడిపేట 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేందర్ రెడ్డి తెలిపారు. గుడిపేట, నంనూర్, చందనాపూర్, ముల్కల్ల గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెన్నూర్ రూరల్, నవంబర్ 15 : మండలంలో దుగ్నెపల్లి సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కారణంగా పరిధిలోని గ్రామాలకు ఉదయం 11 నుంచి మధ్యాహ్న 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'సంఘాలు బలహీనపడితే నష్టం'

సీసీసీ నస్పూర్, నవంబర్ 15 : సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కార్మిక సంఘాలు బలహీనమైతే కార్మికవర్గానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కంపెనీలో ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ జోక్యాన్ని ప్రోత్సహించబోమన్నారు. ఈ నెల 28న డైరెక్టర్(పా)తో జరిగే స్ట్రక్చర్ మీటింగ్‌లో కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. నాయకులు వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బాజీసైదా, మోత్కూరి కొమురయ్య, సతీశ్, నరసింగారావు, లచ్చన్న, నవీన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, పరుశురాం, సందీప్, రాము, దేవేందర్, రమణ, సురేశ్, రవి పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌కు సన్మానం

కాసిపేట, నవంబర్ 15 : మండలంలోని లంబాడీతండా(డీ) పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయాధికారి చెల్లా ప్రభాకర్ రెడ్డిని మాజీ సర్పంచ్ అజ్మీరా తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా పంచాయతీకి వచ్చిన సందర్భంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అజ్మీరా రాజేశ్, లావుడ్య సక్రియా నాయక్, ఏనుగు సుధాకర్ రెడ్డి, బానోత్ తావు నాయక్, మంగ శ్రీకాంత్, దేవిలాల్, ఇస్లావత్ రాజు, భూక్యా తిరుపతి, అజ్మీరా తిరుపతి, అజ్మీరా దేవిసింగ్, భూక్యా రాజేశ్, అజ్మీరా రవి, లావుడ్య ప్రకాశ్, దొంతుల తిరుపతి పాల్గొన్నారు.

తాత్కాలిక వంతెన నిర్మాణం

కాసిపేట, నవంబర్ 15 : కాసిపేట మండలం మామిడిగూడ నుంచి మందమర్రి మధ్యలో వాగుపై తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టారు. మాజీ సర్పంచ్ సంపత్ నాయక్ కృషితో సింగరేణి సంస్థ సహకారంతో నిర్మించిన తాత్కాలిక వంతెనతో రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ మేరకు సంపత్ నాయక్ పరిశీలించారు. రాఘవులు, చందు, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

రెబ్బెన సీఐని కలిసిన నాయకులు

సీఐ బుద్ధె స్వామితో బీఆర్ఎస్ రెబ్బెన మండల నాయకులు

రెబ్బెన, నవంబర్ 15 : రెబ్బెన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బుద్ధె స్వామిని శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. వారిలో పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, మాజీ వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, మాజీ కోఆప్షన్‌మెంబర్ జొరొద్దీన్, నాయకులు బొమ్మినేని శ్రీధర్, దుర్గం భరద్వాజ్, వినోద్ జైస్వాల్, పందిర్ల మధునయ్య, దోమల వెంకన్న, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, ఓరగంటి మల్లేశ్, బోర్కుటే తిరుపతి, దాగం దామోదర్, శ్యాంరావు, విలాస్, జుమ్మిడి అనందరావు, అప్పు, దుర్గం తిరుపతి, రాపర్తి అశోక్, దుర్గం రాజేశ్ తదితరులున్నారు.

కంపెనీ కల్చరల్ మీట్‌లో ఎస్టీపీపీ ఉద్యోగులకు బహుమతి

కొత్తగూడెంలో బహుమతి అందుకుంటున్న ఉద్యోగులు

జైపూర్, నవంబర్ 15 : సింగరేణి కార్పొరేట్ కొత్తగూడెంలో శుక్రవారం కంపెనీ నిర్వహించిన కల్చరల్ మీట్‌లో ఎస్టీపీపీ ఉద్యోగులు బహుమతి సాధించినటుల తెలిపారు. ఎస్టీపీపీ నుంచి ఫోర్‌మన్ రవీంద్రకుమార్ (వేణుగానం), సీనియర్ అసిస్టెంట్ బీ శ్రీనిధి (కర్ణాటక సంగీతం) ప్రాతినిధ్యం వహించగా, ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. కొత్తగూడం జీఎం షాలెంరాజు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఈడీ రాజశేఖర్ ఫోన్‌ద్వారా అభినందించారు.

ముగిసిన ఎక్కాహం

చెన్నూర్ టౌన్, నవంబర్ 15 : చెన్నూర్ పట్టణంలోని శివాలయంలో ప్రారంభించిన నాద ఎక్కాహం శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. పద్మశాలీ సంఘం భక్తుల ఆధ్వర్యంలో యేటా వైకుంఠ చతుర్దశి రోజు ఎక్కాహం ప్రారంభించడం ఆనవాయితీగా వస్తున్నది. ఎక్కాహం అనంతరం పట్టణంలోని పద్మశాలీ సంఘ భవనంలో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం పురవీధుల గుండా కార్తీకస్వామి విగ్రహాన్ని ఊరేగించారు.

గిరిజనుల అభ్యున్నతి దిశగా పథకం

నస్పూర్, నవంబర్ 15 : గిరిజనుల అభ్యున్నతి దిశగా ధర్తీ అబ జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని ప్రధాని నరేంద్రమోడీ టెలికాన్ఫ్ విధానం ద్వారా ప్రారంభించారని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సమీకృత భవన సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్ మోతీలాల్, నోడల్ అధికారి సీతారాం, డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్‌తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భగవాన్ బీర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. గిరిజనులకు నీళ్లు, ఆరోగ్యం, టెలికాం, విద్యుత్, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాల కల్పన కోసం ఈ పథకం అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టయోటా కార్ల మహా గ్రామీణ మహోత్సవం

మహా గ్రామీణ మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌బీఐ ఆర్ఎం రితేష్‌కుమార్ గుప్తా

సీసీసీ నస్పూర్, నవంబర్ 15 : నస్పూర్‌లో శుక్రవారం కరీంనగర్ షోరూం ఆధ్వర్యంలో కాకతీయ టయోటా మహా గ్రామీణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రితేశ్ కుమార్ గుప్తా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. 15 నుంచి 17వ తేదీ వరకు ఈ మహ